# దమ్ము చూపాలె.. దుమ్ము లేపాలె..

## ఈ ఎన్నికల్లో సిరిసిల్ల ప్రజలు అద్భుత తీర్పునివ్వాలె

- ఎగిరేది గులాబీ జెండే.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
- ఎట్లుండే సిరిసిల్ల.. ఎట్లయింది..
- వందేండ్లు చెప్పకునే అభివృద్ధి చేసి చూపిస్త..
- దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుత..
- 'నా చర్మం ఒలిచి చెప్పలు కుట్టించినా మీ రుణం తీర్చుకోలేను'
- ఈ ప్రాంతాన్ని మరో తిర్పూర్‌గా చేయడమే నా కల
- సిరిసిల్ల రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో దమ్ము చూపి, దుమ్ము లేపాలని సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. మరోసారి ఎగిరేది గులాబీ జెండేనని, వచ్చేది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన సిరిసిల్లలో రోడ్‌షోను నిర్వహించారు. మధ్యాహ్నం 3.15 గంటలకు సిరిసిల్లకు చేరుకున్న మంత్రి, కొత్త బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం నుంచి ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో ప్రచార రథంపై ముందుకు సాగారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద అమాత్యుడు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2009లో సిరిసిల్ల ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించి.. రాజకీయ గుర్తింపు ఇచ్చి.. చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం కల్పించారని, మీకు ఏమిచ్చి రుణం తీర్చుకోవాలని ఉద్వేగానికి లోనయ్యారు. తన చర్మం ఒలిచి మీకు చెప్పులు కుట్టించినా రుణం తీర్చుకోలేనని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి, టూరిజం ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తానని, మిడ్‌మానేర్‌ను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తానని చెప్పారు. సిరిసిల్లకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం తన కల అని, పరిశ్రమలు, ఐటీని ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. త్వరలో సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు రైలు కూత వినిపిస్తానని చెప్పారు. మీరిచ్చిన అవకాశంతో చిరకాలం గుర్తుండేలా సిరిసిల్లను అభివృద్ధి చేస్తానన్నారు. పలాన ఎమ్మెల్యే వల్లే సిరిసిల్ల నలుదిశలా అభివృద్ధి జరిగిందంటూ వందేండ్లు చెప్పుకునేలా చేయలనేది తన కోరిక అని వెల్లడించారు. 2009 ఎన్నికల్లో మీరు నాకు ఓటేసి గెలిపించారని, కేసీఆర్ నాయకత్వంలో ఒక సైనికుడిగా పని చేస్తున్నాని, ఇంకా చేస్తానన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న కరీంనగర్‌లోని అల్గునూర్ చౌరస్తా వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో అరెస్టు అయ్యానని, జైలుకు వెళ్లానని, తనపై కేసులు కూడా పెట్టారన్నారు. కేసీఆర్ పోరాట పటిమతో 2014లో తెలంగాణ సాధించుకున్నామని, తొలిసారి 63 అసెంబ్లీ స్థానాలను గెలుపొందామన్నారు. తొలిసారి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కొత్త పథకాలతో అన్నివర్గాలకు పథకాలు అందించి సేవ చేశామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అమలు చేసిన పథకాలతో ప్రజలు మెచ్చి రెండోసారి 88అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టారని వివరించారు. రెండో దఫాలో సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగించారన్నారు. కరోనాతో దరిద్రం వచ్చిందని, ఐదేండ్లలో రెండున్నరేండ్లు కరోనా కాలం సాగిందన్నారు. మరో ఆరు నెలలు ఎన్నికలకు గడిచిపోయిందని వివరించారు.

### ఎట్లుండే సిరిసిల్ల.. ఎట్లయ్యింది

సిరిసిల్ల నాడు ఎట్లుండే.. నేడు ఎట్లయ్యిందో.. చూడాలని మంత్రి కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లను జిల్లాను చేసింది కేసీఆరేనని, నూతనంగా ఆవిర్భవించిన జిల్లాలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, నేతన్నలకు బతుకమ్మ చీరెల ఆర్డర్లు, ఆర్‌వీఎం దుస్తుల ఆర్డర్లు, వైద్య కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, అగ్రికల్చరల్ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల, అక్వాహబ్, సిరిసిల్ల పట్టణ సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. అప్పారెల్ పార్కు ఏర్పాటు ద్వారా పట్టణంతోపాటు సమీప గ్రామాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. నిజంగా సిరిసిల్లలో ఎం జరుగలేదా..? అని ప్రశ్నించారు. మార్పు కావాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, కానీ మార్పు కోసమే తెలంగాణ తెచ్చుకున్నామని వివరించారు.


జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

### కాంగ్రెస్ కొత్త పార్టీ కాదు, చెత్త పార్టీ

మార్పు కావాలని అంటున్న కాంగ్రెస్ కొత్త పార్టీ కాదని.. అదో చెత్త పార్టీ అని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. పదకొండు సార్లు అధికారం అందిస్తే, చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల, నేతన్నల ఆత్మహత్యలను నివారించారా..? అని ప్రశ్నించారు. యాభై ఐదేండ్లు ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కరెంటు సక్కగా ఇచ్చిందా..? నీళ్లు సక్కగా ఇచ్చిందా..? దిక్కుమాలిన దరిద్ర్యాన్ని మళ్లీ తెచ్చుకుందామా..? అని ప్రజలనుద్దేశించి అడిగారు. కరెంటు 24గంటలు ఇవ్వడం లేదని కాంగ్రెస్, బీజేపీ ఆరోపిస్తున్నారని, వారికి ఒక బంఫర్ అఫర్ ఇస్తున్నాని సిరిసిల్లలలో ఏ ప్రాంతంకైనా వెళ్లి కరెంటు తీగలను పట్టుకోవాలని, అప్పుడు కరెంటు ఉందో లేదో తెలుస్తుందని, దెబ్బకు తెలంగాణ దరిద్రం పోతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక నేతన్నల సాంచాలసప్పుడు ఆగిపోయిందని, గ్రామాల్లో ఎవరైనా చచ్చిపోతే అంత్యక్రియల అనంతరం స్నానాల కోసం సెస్ అధికారులను బతిమిలాడే పరిస్థితులు ఇంకా ప్రజలకు గుర్తున్నాయన్నారు.

### సిరిసిల్లను మరో తిర్పూర్ చేస్త..

సిరిసిల్లను మరో తిర్పూర్‌గా చేయడమే తన కల అన్ని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఏటా తిర్పూర్‌లో 40వేల కోట్ల ఉత్పత్తులు జరుగుతాయని పేర్కొన్నారు. అక్కడి ఉత్పత్తుల అధ్యయనం కోసం నాలుగు ప్రత్యేక బృందాలను పంపినట్లు వివరించారు. అక్కడి కంటే అత్యాధునికను అందింపుచ్చుకొని దేశంలోనే తిర్పూర్‌కు దీటుగా సిరిసిల్లను తిర్చిదిద్దాలనేది నా కల అని చెప్పారు. ఇప్పటికే నేతన్న ఉపాధి కోసం బతుకమ్మ చీరెల తయారీ, ఆర్‌వీఎం దుస్తుల తయారీ ఆర్డర్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఆసాముల సమస్యలను ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్కర్ టూ ఓనర్ పథకంలో భాగంగా ₹400 కోట్లతో 1200 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆరు నెలల్లో యార్న్ డిపో ఎర్పాటు చేస్తానని ప్రకటించారు. పాలిస్టర్, కాటన్ పరిశ్రమ పూర్తి స్థాయిలో అవకాశాలు దొరికేటట్టు ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

### దేశంలో నంబర్‌వన్ నియోజకవర్గంగా చేస్త

సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా చేస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. సిరిసిల్లలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కొంతేనని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. సిరిసిల్లలోని ఇందిరానగర్, బీవైనగర్, రాజీవ్ నగర్, సర్దార్‌నగర్‌లో పట్టాలను పూర్తి స్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. సిరిసిల్ల మన్సిపాలిటీలో ఉన్న విలీన గ్రామాలు సిరిసిల్ల మున్సిపాలిటీలో ఉంచాలా..? లేక మీకు ప్రత్యేకంగా గ్రామంగా కేటాయించాలనేది వీలీన గ్రామాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మీ అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. సిరిసిల్లలోని ముంపు ప్రాంతాలైన శాంతినగర్, శ్రీనగర్ కాలనీ ముంపు సమస్య లేకుండా అండర్ డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. డబుల్ బెడ్రూం ఇండ్లు అందని వారికి, కేటాయిస్తామని వివరించారు. జిల్లాలో వంద శాతం అక్షరాస్యతతో కేరళ తరహాలో చేస్తానన్నారు. గల్ఫ్ సోదరులకు అక్కడ ఏర్పడే సమస్యలను తీర్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సిరిసిల్లకు అన్ని తెచ్చానని, యూనివర్సిటీకి కూడా తీసుకువచ్చే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడ్ల మంజుల, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్‌కు అభివాదం చేస్తున్న పట్టణ ప్రజలు


జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, పట్టణ ప్రజలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★I, TAREEQHA NAYEEM, W/o. Mohammad Akeel, R/o. B2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as TARIKHA NAYEEM, W/o. Mohammad Akeel.
NT-313030

★I, MOHAMMED AKEEL, S/o. Mohammed Sarwar, R/o. 2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as MOHAMMAD AKEEL, S/o. Mohammed Sarwar.
NT-313030

★I, MAZHER ALI, R/o. 7-3-31, Flat No. 204, Kashmeergadda, Karimnagar, TS. Changed My Name as MOHAMMED MAZHAR ALI, S/o. Shaik Ali Ahmed.
NT-313030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194